dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ సంపుటి: 01 సంచిక: 27 మంగళవారం15 సెప్టెంబర్ 2026

# వెలిచాలలో మట్టిగణపతుల పంపిణీ

**పంపిణీచేసిన గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు**



**రామడుగు డీసీ**
రామడుగు మండలం వెలిచాల గ్రామంలో సోమవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు ఆధ్వర్యంలో అందజేశారు. గ్రామస్థులకు దాదాపు 600 మట్టి గణపతులను గ్రామ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లమ్మల వసంత కృష్ణంరాజు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు..

# విఘ్నాలు తొలగాలి.. అభివృద్ధి వెల్లివిరియాలి

**కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వినాయక పూజలు**



**కరీంనగర్ డీసీ :**
విఘ్నాలను తొలగించి శుభకార్యాలకు శ్రీకారం చుట్టే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా పాలన మరింత సమర్థవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో కొలువుదీరిన వినాయక స్వామికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుటుంబ సభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, పరిపాలనాధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ వినాయక స్వామిని ప్రార్థించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గోధుమపిండి, పసుపు గణపతి

**ఫోర్త్ క్లాస్ చిన్నారి అద్భుత సృజనాత్మకత**



**కరీంనగర్ డీసీ**
గణపతి పండుగ అంటేనే ప్రత్యేకం.. అందులోనూ చిన్నారులకు మరింత ప్రత్యేకమైన ఇష్టం. గణపతి తయారీ అంటే కేవలం మట్టితోనే కాదు. ఒక్కొక్కరు తమ అభిరుచికి తగ్గట్టుగా వినాయకులకు తయారు చేయించుకుంటారు. లేదా తయారచేసుకుంటారు. ఈ కోవాలోనే కరీంనగర్‌లోని విద్యానగర్‌కు చెందిన ఫోర్త్ క్లాస్ చిన్నారి గోధుమపిండి, పసుపును కలిపి గణపతి ప్రతిమను తయారు చేసింది. చిన్నారి సృజన్మాతకతను పలువురు అభినందిస్తున్నారు.



# బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు

**మొక్కులు చెల్లించుకున్న భక్తజనం**

**శంకరపట్నం డిసి ప్రతినిధి**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బొజ్జ గణపయ్యకు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జన ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బొజ్జ గణపయ్య కు గణపతి యువజన భక్త మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి రామయ్య బొజ్జ గణపయ్య మా ఆపదలను తీర్చే నీకు మొక్కులు చెల్లించుకుంటామంటూ వినాయక చవితిని పురస్కరించుకొని, గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తుని చాటుకున్నారు. తొమ్మిది రాత్రుల అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువులలో కుంటలలో బొజ్జ గణపయ్యను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం భక్తజన కోటి ఆచారం.





